సాక్షి
తిరుపతి
బుధవారం । 11 । అక్టోబర్ । 2023



ముక్కంటి సేవలో..
శ్రీకాళహస్తీశ్వర స్వామిని మంగళవారం తెలంగాణ సీఎం కేసీఆర్ సతీమణి కే.శోభారావు దర్శించుకున్నారు. -IIలో



పవిత్రోత్సవాలు ప్రారంభం
వడమాలపేటలోని శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాలు మంగళవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. -IIలో

	గరిష్టం	కనిష్టం
తిరుపతి	36	23
చిత్తూరు	34	23
తిరుమల	30	19
గూడూరు	37	25
నగరి	36	24

న్యూస్‌రీల్

అభివృద్ధి పనుల పరిశీలన



అభివృద్ధి పనులపై ఆరా తీస్తున్న కమిటీ సభ్యులు

వాకాడు: ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథక ద్వారా వాకాడు మండలంలో నిర్వహించిన వివిధ రకాల అభివృద్ధి పనులను మంగళవారం కేంద్ర అభివృద్ధి పనుల కమిటీ సభ్యులు పరిశీలించారు. కమిటీ సభ్యుడు ఏ.మురళి మాట్లాడుతూ ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం మండలంలో తొలి విడత 5, రెండో విడతలో మరో 5 గ్రామాలను ఎంపిక చేసిందన్నారు. ఈ రెండు విడతల్లో రూ.1.6 కోట్లు మంజూరు చేసి అభివృద్ధి చేసినట్టు వెల్లడించారు. పనులు ఏమేరకు జరిగినాయి, ఎంత నిధులు ఖర్చు చేశారన్న వాటిపై తనిఖీలు చేపట్టినట్టు పేర్కొన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు కాలా వల్లీప్రసాద్ పాల్గొన్నారు.

లెక్కల్లో తప్పులు చూపొద్దు



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి

తిరుపతి అర్బన్: బడిబయట పిల్లలను కచ్చితంగా బడిలో చేర్పించడానికి విద్యాశాఖ అధికారులు కృషి చేయాలని కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన కలెక్టరేట్‌లో విద్యాశాఖ అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల సంఖ్యను మాత్రమే ఆన్‌లైన్‌లో ఆధార్ కార్డులతో అప్‌లోడ్ చేయాలన్నారు. పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల సంఖ్య, ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన సంఖ్య ఒక్కటిగా ఉండాలని స్పష్టం చేశారు. వ్యత్యాసాలు ఉంటే ఊరుకోమని హెచ్చరించారు. ఇంటర్ విద్యార్థుల విషయంలోనూ అదేపద్ధతి పాటించాలన్నారు. డీఈఓ శేఖర్, డీఎల్‌డీఓ సుశీలాదేవి, వాణి, ఆదిశేషారెడ్డి, సర్వశిక్ష అభియాన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశే జగనన్న లక్ష్యం

- మంత్రి ఆర్కే.రోజా



మాట్లాడుతున్న మంత్రి ఆర్కే.రోజా

నింద్ర: ఆరోగ్య ఆంధ్రప్రదేశే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని, అందులో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు చేశారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, క్రీడల శాఖ మంత్రి ఆర్కే రోజా అన్నారు. మంగళవారం నింద్ర మండలం మేళంబాకంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరినీ సంపూర్ణ ఆరోగ్యవంతులను చేయాలన్న ఉద్దేశంతోనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని, ఇందులో భాగంగానే ఆరోగ్య సురక్ష , విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ తదితరాలు అమలు చేశారన్నారు. వైఎస్సార్ చేయూత, రైతుభరోసా తదితర సంక్షేమ పథకాలకు అర్హత ఉంటే అవి మీ ఇంటికే వస్తాయని, మీ బ్యాంకు ఖాతాలోకే నగదు జమ అవుతుందన్నారు. ప్రజలకు అవినీతి రహిత సంక్షేమం అందించారన్నారు. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని ఆమె పిలుపునిచ్చారు. అనారోగ్యంలో బాధపడుతున్న పేదలు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేసి, పైసా ఖర్చులేకుండా ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా పొందే అవకాశం కల్పించిందన్నారు. అనంతరం మంత్రి శిబిరానికి వచ్చిన 61 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద రూ.5 లక్షల బీమా పథకం పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ దీప, వైస్ ఎంపీపీ శుభ, ఎంపీడీఓ అరుణ, తహసీల్దార్ అమరేంద్రబాబు, సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, ఆర్బీకే చైర్మన్ వీరయ్య, సింగిల్ విండో అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి మేరి, మండల కన్వీనర్ వేణురాజు, ఎంపీటీసీ సభ్యుడు విజేష్, సర్పంచ్ బాలకృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న లేఅవుట్లలో పురోగతి తప్పనిసరి

తిరుపతి అర్బన్: జగనన్న లేఅవుట్లలో ప్రతి వారం ఇచ్చే నివేదికలో పురోగతి చూపాలని కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన కలెక్టరేట్‌లో జిల్లా గృహనిర్మాణశాఖ ప్రత్యేక అధికారి రామచంద్రారెడ్డి, పీడీ వెంకటేశ్వరావుతో కలిసి ఇంటి నిర్మాణాలపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇంటి నిర్మాణాలు వేగవంతంగా పూర్తి చేయడంతోపాటు నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలన్నారు. మరోవైపు మౌలిక వసతుల విషయంలో రాజీపడొద్దని చెప్పారు. అధికారులు కిషోర్ కుమార్, చంద్రశేఖర్ బాబు, దాసయ్య, శ్రీనివాసులు, చలమయ్య, శేషగిరి, జహీర్, మోహన్ పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై దృష్టి సారించాలి

తిరుపతి తుడా: ప్రతిఒక్కరూ మానసిక ఆరోగ్యంపై దృష్టి సారించాలని స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వీ.కుమార్ సూచించారు. స్విమ్స్ శ్రీపద్మావతి ఆడిటోరియంలో మంగళవారం ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక రుగ్మతలు దరిచేరకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్త పడాలన్నారు. పని, శారీరక, మానసి ఒత్తిడి, అనవరసర ఆలోచనలు మదిలోకి రాకుండా ఉండేందుకు ప్రయత్నించాలని చెప్పారు. విద్యార్థినీవిద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన, వ్యాస రచన పోటీలను నిర్వహించారు.లిందులో విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. స్విమ్స్ డీన్ డాక్టర్.అల్లాడి మోహన్, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ నాగరాజు, సైక్రియార్టీ విభాగాధిపతి డాక్టర్ గణేష్‌కుమార్, కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ప్రిన్సిపల్ డాక్టర్ సుధారాణి, కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ ప్రిన్సిపల్ డాక్టర్ మాధవి, డాక్టర్ వెంకటరామిరెడ్డి, డాక్టర్ కళావత్, డాక్టర్ శ్రీహరి, డాక్టర్ భాగ్యలక్ష్మి, సైక్రియార్టీ వైద్యులు డాక్టర్ దుర్గాంజలి, డాక్టర్ నిరోషా, డాక్టర్ భావన, వివిధ విభాగాల వైద్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్‌వీ.కుమార్

15 నుంచి శరన్నవరాత్రి మహోత్సవాలు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఆలయ చైర్మన్, పాలక మండలి సభ్యులు

తిరుపతి కల్చరల్: శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో ఈనెల 15 నుంచి 24వ తేదీ వరకు పది రోజుల పాటు శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్ కట్టా గోపీయాదవ్ తెలిపారు. ఈమేరకు మంగళవారం గంగమ్మ ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కమిటీ సభ్యులతో కలిసి శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొలి రోజు 15వ తేదీన ఆదివారం గణపతి హోంతో ఉత్సవాలు ఆరంభమవుతాయన్నారు. అనంతరం తొమ్మిది రోజుల పాటు అమ్మవారు వివిధ రూపాలలో కొలువై భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. ఆయన వెంట అర్చకుడు రామకృష్ణాశర్మ, పాలక మండలి సభ్యులు టీ.భారతి, ధనశేఖర్, హరినాథరెడ్డి, వెంకటేశ్వరరావు, క్రిష్ణమ్మ, గీత, రమణమ్మ ఉన్నారు.

ముక్కంటి సేవలో తెలంగాణ సీఎం కేసీఆర్ సతీమణి



శోభారావుకు జ్ఞాపిక అందజేస్తున్న బియ్యపు శ్రీవాణిరెడ్డి, పవిత్రారెడ్డి

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సతీమణి కె.శోభారావు దర్శించుకున్నారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సతీమణి బియ్యపు శ్రీవాణిరెడ్డి, వేదపండితులు పూర్ణకుంభ ఆమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో పండితులు వేద ఆశీర్వచనం అందించగా.. అధికారులు స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలను అందజేశారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, బియ్యపు పవిత్రారెడ్డి, ఆకర్ష్‌రెడ్డి, పాలకమండలి సభ్యులు మున్నా రాయల్ తదితరులు పాల్గొన్నారు.

రైఫిల్ షూటింగ్ జిల్లా జట్ల ఎంపిక

తిరుపతి ఎడ్యుకేషన్ : ఉమ్మడి చిత్తూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం తిరుపతిలోని ఎస్వీజేఎస్ఎం పాఠశాల ఆవరణలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అండర్–14, 17, 19 రైఫిల్ షూటింగ్ బాలబాలికల జిల్లా జట్ల ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి దాదాపు 250 మందికిపైగా క్రీడాకారులు హాజరయ్యారు. ఆయా విభాగాల్లో పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రదర్శన కనబరిచిన 27 మంది బాలురు, 27 మంది బాలికలను అండర్–14, 17, 19కు ఎంపిక చేసినట్లు ఎస్‌జీఎఫ్ కార్యదర్శులు విజయకుమారి, జయరామయ్య తెలిపారు.

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌నే బురిడీ కొట్టించారు!

– బ్యాంక్ ఖాతాలో ఉన్న రూ.98 వేలు స్వాహా

నాయుడుపేట టౌన్: సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు ఓ వ్యక్తి ఫోన్ చేసి ఇంటర్నేషనల్ కొరియర్ నిర్వాహకులమని చెప్పి బురిడీ కొట్టించారు. ఆపై ఆధార్ తదితర వివరాలను తెలుసుకుని అతని బ్యాంక్ ఖాతాలో ఉన్న రూ.98,900 నగదును ఆన్‌లైన్‌లో డ్రాచేసుకున్న ఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం.. పట్టణంలోని బేరిపేటకు చెందిన ప్రమోద్ పవన్‌కుమార్ చెన్నైలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. సోమవారం ఉదయం ముంబయి నుంచి ఇంటర్నేషనల్ కొరియర్ సర్వీసు నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి పవన్‌కుమార్‌ను నమ్మించారు. మీకు వచ్చిన ఓ పార్శిల్‌ను మీరు తిప్పి పంపించారని, అందులో వస్తువులను ఓ నిఘా విభాగం వారు పరిశీలన చేయాలని చెప్పినట్లు తెలియజేశారు. దీంతో పవన్‌కుమార్ కొంత భయాందోళనకు గురయ్యాడు. దీనికోసం మీ ఆధార్ నంబరు తెలపాలని చెప్పి, ఓటీపీ తెలుసుకుని వెంటనే అతని బ్యాంక్ ఖాతాలో ఉన్న రూ.98,900 నగదును మాయం చేశారు. ఆపై విషయం తెలుసుకున్న బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. కేసు దర్యాప్తులో ఉంది.



ప్రసన్న వెంకన్న పవిత్రోత్సవాలు ప్రారంభం



స్వామి,అమ్మవార్లకు స్నపన తిరుమంజనం

పుత్తూరు రూరల్: వడమాలపేట మండలం అప్పలాయగుంటలో టీటీడీ అనుబంధంలో ఉన్న శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో మూడు రోజుల పవిత్రోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజైన మంగళవారం తెల్లవారు జామున సుప్రభాత సేవతో శ్రీస్వామివారిని మేల్కొలిపి శుద్ధి, తోమాలసేవ, అర్చన నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు సూర్యకుమారాచార్యులు ఆధ్వర్యంలో యాగశాలలో వైదిక కార్యక్రమాలను నిర్వహించారు. వేద మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా పవిత్ర ప్రతిష్ట నిర్వహించారు. తదుపరి శ్రీపద్మావతి, ఆండాళ్ సమేత ప్రసన్న వేంకటేశ్వ స్వామి వారికి స్నపన తిరుమంజనం వేదోక్తంగా చేపట్టారు. సాయంత్రం ఉభయ దేవేరులు సహా స్వామి వారి ఉత్సవర్లను పట్టు పీతాంబరాలు, విశేష ఆభరణాలు, పరిమళభరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి తిరుచ్చిపై కొలువుదీర్చారు. తదుపరి తిరువీధి ఉత్సవం నయనానందకరంగా జరిగింది. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించారు. రాత్రి యాగశాలలో హోమం, వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఏఈఓ ప్రభాకర్‌రెడ్డి, సూపరింటెండెంట్ శ్రీవాణి, ఆలయ అధికారి శివకుమార్ పర్యవేక్షించారు.

నేడు పవిత్ర సమర్పణ

పవిత్రోత్సవాల్లో రెండవ రోజు బుధవారం ఉదయం 9–30 గంటలకు స్నపన తిరుమంజనం, 11–30 నుంచి 12–30 గంటల నడుమ స్వామి, అమ్మవార్లకు పవిత్ర సమర్పణ ఉంటుందని ఆలయ ఏఈఓ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

5 కిలోల గంజాయి స్వాధీనం



ఆర్టీసీ బస్టాండ్ వద్ద పట్టుబడిన వ్యక్తులు, స్వాధీనం చేసుకున్న గంజాయితో పోలీసు అధికారులు

సూళ్లూరుపేట రూరల్: అక్రమంగా తరలిస్తున్న 5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్టు సూళ్లూరుపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు మంగళవారం తెలిపారు. సీఐ సూర్యనారాయణ కథనం.. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద తనిఖీ చేస్తుండగా ఒడిశా రాష్ట్రం, మల్కాన్‌గిరి జిల్లా, బరియబహల్ ప్రాంతానికి చెదిన మందస్ మంతల్(27), అదే జిల్లా టింగాలిగూడ గ్రామానికి చెదిన బలరాం గౌడ్ (18) అనుమానాస్పదంగా బస్టాండ్ వద్ద తచ్చాడుతూ పోలీసులకు తారసపడ్డారు. ఈ క్రమంలో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బయటపడింది. తాము ఒడిశా రాష్ట్రం నుంచి బెంగళూరుకు గంజాయిని సరఫరా చేసేందుకు సూళ్లూరుపేటకు చేరుకున్నామని ఒప్పుకున్నారు. ఆపై వారి వద్ద ఉన్న 5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.

సమష్టిగా పనిచేద్దాం



మాట్లాడుతున్న డీపీటీఓ చెంగల్‌రెడ్డి

తిరుపతి అర్బన్: తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయడానికి సమష్టిగా పనిచేయాలని జిల్లా ప్రజా రవాణా అధికారి చెంగల్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆర్టీసీ ఉద్యోగ సంఘం నేతలతో తన చాంబర్‌లో సమావేశమయ్యారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా సర్వీసులు నడపాలని సూచించారు. గత బ్రహ్మోత్సవాల తరహాలో విజయవంతం చేయాలని కోరారు. అనవసరంగా సెలవులు పెట్టొద్దన్నారు. డిప్యూటీ సీటీఎం భాస్కర్, పీఓ పార్థసారథి పాల్గొన్నారు.

కూల్‌డ్రింక్ షాపులపై ఆకస్మిక దాడులు



తనిఖీలు నిర్వహిస్తున్న సీఐ నరసింహారావు

నాయుడుపేట టౌన్: పట్టణంలోని బ్రాహ్మణవీధిలోని ఓ కూల్‌డ్రింక్ షాపుపై సీఐ నరసింహారావు ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం రాత్రి ఆకస్మిక దాడులు నిర్వహించారు. అక్రమంగా విక్రయిస్తున్న 8 మద్యం ఫుల్ బాటిళ్లు, పది క్వార్టర్ సీసాలను స్వాధీనం చేసుకున్నారు. కూల్‌డ్రింక్ షాపు యాజమాని ఎద్దల ప్రతాప్‌రెడ్డిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు. ఈ దాడుల్లో ఏఎస్ఐ ధర్మయ్య, కానిస్టేబుల్ కుమార్‌రాజా పాల్గొన్నారు.

13న జిల్లాకు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాక

చిత్తూరు కలెక్టరేట్ : రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ఈనెల 13వ తేదీన చిత్తూరు జిల్లా పర్యటనకు రానున్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారులకు సమాచారం అందింది. ఆయన శుక్రవారం జిల్లాలో పలు ప్రాంతాల్లో పాఠశాలలు, కళాశాలలు ఆకస్మికంగా తనిఖీ చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాడు–నేడు పనుల పురోగతి, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించనున్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

- మూడు రోజులుగా ఇంట్లోనే మృతదేహం
- దుర్వాసన రావడంతో ఘటన వెలుగులోకి

వెంకటగిరి రూరల్: ఇంట్లో అనుమానాస్పందంగా వ్యక్తి మృతి చెందిన ఘటన పట్టణంలోని బంగారుపేటలో మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం.. కలువాయి మండలం, కనుపూరుపల్లి గ్రామానికి చెందిన బొమ్మన నాగార్జున (35), బంగారుపేటకు చెందిన మౌనిక భార్యాభర్తలు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మద్యానికి బానిసైన నాగార్జున తరచూ భార్యతో గొడవపడేవాడు. భర్త వేధింపులు భరించలేక భార్య మౌనిక పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ క్రమంలో నాగార్జున కూడా బంగారుపేటలోనే మరో ఇంటిని అద్దెకు తీసుకుని నివాసముంటున్నాడు. గత శనివారం నాగార్జున అనారోగ్యానికి గురికావడంతో భార్య మౌనిక, ఆమె తల్లి బంగారుపేట పీహెచ్‌లో వైద్య పరీక్షలు చేయించారు. ఆపై నాగార్జున ఉండే నివాసం వద్దకు తీసుకొచ్చి వదిలిపెట్టారు. అప్పటి నుంచి నాగార్జున కనిపించకుండా పోయాడు. అనుమానంతో మౌనికతల్లి నాగార్జున ఉండే నివాసం వద్ద పరిశీలించగా అతను మృతిచెంది ఉన్నాడు. ఈ మేరకు పోలీసులకు సమాచారం అందించారు. కేసు దర్యాప్తులో ఉంది.

ఉరివేసుకుని యువకుడి మృతి



ధనుంజయులు(ఫైల్)

చంద్రగిరి: ఉరివేసుకుని యువకుడు మృతి చెందిన ఘటన చంద్రగిరి పంచాయతీ, ఇందిరమ్మ కాలనీలో మంగళవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల మేరకు.. చంద్రగిరి ఇందిరమ్మ కాలనీకి చెందిన ఈశ్వర్‌రెడ్డి, సరళ దంపతుల కుమారుడు ధనుంజయులు అలియాస్ పండు(26) పెయింటర్. మూడేళ్ల క్రితం కావేరి అనే యువతితో ధనుంజయులుకు వివాహమైంది. వీరికి రెండేళ్ల పాప ఉంది. ఈ క్రమంలో ధనుంజయులు జల్సాలకు అలవాటుపడి మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో తరచూ ఇంట్లో గొడవలు జరుగుతూ ఉండేవి. సోమవారం రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చిన ధనుంజయులు కుటుంబ సభ్యులతో గొడవకు దిగాడు. ఈ క్రమంలో మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకుని తనువు చాలించాడు. దీనిపై పోలీసులను సంప్రదించగా, తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

15 నుంచి ఆదిలక్ష్మీదేవి శరన్నవ రాత్రి ఉత్సవాలు



పెంచలకోన క్షేత్రం

రాపూరు: పెంచలకోనలో స్వయంభువుగా వెలసిన శ్రీఆదిలక్ష్మీదేవికి ఈనెల 15 నుంచి 24వ తేదీ వరకు శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. 15వ తేదీ సాయంత్రం 6 గంటలకు కలశస్థాపన, ఆదిలక్ష్మీదేవికి సౌభాగ్యలక్ష్మీదేవిగా అలంకరణ, 16న ఆదిలక్ష్మీదేవి అలంకరణ, 17న ధాన్యలక్ష్మి అలంకరణ, 18న ధైర్య లక్ష్మి అలంకరణ, 19న గజలక్ష్మి అలంకరణ, 20వ తేదీన సంతానలక్ష్మి అలంకరణ, 21న విద్యాలక్ష్మి అలంకరణ, 22న విజయలక్ష్మీదేవి అలంకరణ, 23న ధనలక్ష్మి అలంకరణ, 24న విజయదశమి సందర్భంగా శ్రీపెనుశిల లక్ష్మీనరసింహస్వామికి అభిషేకం, పూలంగిసేవ, ఉదయం పారువేట ఉత్సవం, కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.

న్యాయం చేయాలంటూ మృతదేహంతో నిరసన



సిద్దిక్ ఇంటి వద్ద రఫీ మృతదేహంతో నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు, బంధువులు

రామచంద్రాపురం: న్యాయం చేయాలంటూ మృతదేహంతో నిరసన చేపట్టిన ఘటన మంగళవారం మండలంలో చర్చనీయాంశమైంది. స్థానికులు వివరాల మేరకు.. గత గురువారం రాత్రి మండలంలోని అనుపల్లి పంచాయతీ, బొప్పరాజుపల్లిలో మహ్మద్ రఫీ (42) కుమారులు ఇంటి వద్ద ఆడుకుంటుండగా సిద్దిక్ తండ్రి ఎర్రసాహెబ్ వారిని దూషించాడు. దీంతో ఇరు కుటుంబాల మధ్య గొడవలు జరిగాయి. ఈ క్రమంలో సిద్దిక్ కర్రతో రఫీ తలపై బలంగా కొట్టడంతో అతను అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. వెంటనే బంధువులు రఫీని తిరుపతి స్విమ్స్ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. దీంతో మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు రఫీ మృతదేహాన్ని సిద్దిక్ ఇంట్లో పెట్టేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పోలీసులు, గ్రామస్తుల మధ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఆపై సిద్దిక్ ఇంటి వద్ద రఫీ మృతదేహాన్ని ఉంచి నిరసన చేపట్టారు. మృతునికి ముగ్గురు కుమారులు, భార్య ఉన్నారు. ఇంటికి పెద్ద దిక్కును కోల్పోవడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

'చెత్త నుంచి సంపద' పరిశీలన



సమావేశంలో మాట్లాడుతున్న శిరీష

పాకాల : పాకాల సమీపంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సెంట్రల్ కిలా కో–ఆర్డినేటర్ శిరీష మంగళవారం సందర్శించారు. ఆమె మాట్లాడుతూ ఐఎస్‌ఓ సర్టిఫికేషన్ కోసం పాకాల చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించామని తెలిపారు. అనంతరం స్థానిక సచివాలయంలో అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆరోగ్య సంరక్షణ, నాణ్యత, నిర్వహణకు అవసరమైన మార్గదర్శకాలను అందిస్తున్నట్లు వివరించారు. ఇక్కడ పరిస్థితులకు తగ్గట్టుగా ఎంత మేర అభివృద్ధి చేయవచ్చు, ఐఎస్‌ఓ రూల్స్‌ను ఏవిధంగా పాటించాలని కూడా సూచనలు చేస్తున్నామన్నారు. త్వరలోనే సెంట్రల్ టీం పాకాలను సందర్శించి ఐఎస్‌ఓ సర్టిఫికేట్ జారీకి చర్యలు చేపడుతుందని వెల్లడించారు. కార్యక్రమంలో డీఎల్‌పీఓ రూపారాణి, జెడ్పీటీసీ సభ్యులు నంగా పద్మజారెడ్డి, ఎంపీడీఓ ప్రభాకర్, ఈఓపీఆర్డీ మాలతి, సర్పంచ్ కస్తూరి, ఈఓ మోతీ పాల్గొన్నారు.

16న ఈవీఎంల తనిఖీ



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి

తిరుపతి అర్బన్ : రేణిగుంట వేర్ హౌసింగ్ ఆవరణలోని గోదాముల్లో భద్రపరచిన ఈవీఎంలను ఈ నెల 16వ తేదీన తనిఖీ చేయనున్నట్లు కలెక్టర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో వివిధ రాజకీయపార్టీల నేతలతో ఆయన సమావేశమయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ తనిఖీలో భాగంగా ఓటింగ్ యంత్రాలకు అనుబంధమైన కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీప్యాట్, ఓటింగ్ బటన్లు, ప్రింట్ స్లిప్‌లను నిశితంగా పరిశీలించనున్నట్లు వివరించారు. జిల్లాకు ఇప్పటివరకు బ్యాలెట్ యూనిట్లు 6,780, కంట్రోల్ యూనిట్లు 4,270, వీవీప్యాట్లు 6,450 అందాయని తెలిపారు. డిఫెక్టివ్ ఈవీఎంల వివరాలు కూడా రాజకీయ పార్టీలకు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఈవీఎంల ఎఫ్‌ఎల్‌సీ తర్వాత రాండమైజేషన్ చేస్తామని, వాటి భద్రత అంశంలో ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల మేరకు రాజకీయ పార్టీల సమక్షంలో సీల్ వేయనున్నట్లు వెల్లడించారు.

మహిళా వర్సిటీకి ప్రశంసలు



వీసీ భారతికి ప్రశంసాపత్రం అందిస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ

తిరుపతి సిటీ : శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో విద్యాప్రమాణాలపై విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, హయ్యర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రొఫెసర్ శ్యామలరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు వర్సిటీ వీసీ ప్రొఫెసర్ భారతిపై ప్రశంసలు కురిపించారు. మంగళవారం విజయవాడలో నిర్వహించిన 'రసాస్వద ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ సెలబ్రేషన్స్'కు వీసీ భారతి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాక్, ఎన్ఐఆర్ఎఫ్‌లో ఉత్తమ పనితీరు కనబరిచి ఏ ప్లస్ ర్యాంకింగ్ సాధించినందుకు ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.

దొంగ అరెస్ట్

తిరుపతి క్రైం: ఘరానా దొంగను క్రైమ్ పోలీసులు రామానుజపల్లి చెక్‌పోస్టు వద్ద అరెస్ట్ చేసిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. క్రైమ్ డీఎస్పీ రవికుమార్ కథనం.. తిరుపతి జిల్లా, గోవింద ధామం సమీపంలో నివాసం ఉంటున్న ఆవులకుంట నరేష్ అలియాస్ నరేష్ కొంతకాలంగా రేణిగుంట, తిరుచానూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో నాలుగు దొంగతనాలకు పాల్పడ్డాడు. గతంలో 2012 నుంచి 2023 వరకు 40 దొంగతనాలు చేశాడు. ఇతనిపై తిరుపతి, చంద్రగిరి, బాకరాపేట, రాయచోటి, కోడూరు తదితర ప్రాంతాల్లో కేసులు నమోదై జైలుకెళ్లాడు. 2021లో చంద్రగిరి పోలీసులు పీడీ యాక్ట్ కూడా నమోదు చేసి సెంటర్ జైలుకు పంపించారు. 2023లో బయటికి రాగానే తిరిగి దొంగతనాలకు పాల్పడ్డాడు. ఇతన్ని అరెస్ట్ చేసి, తన వద్ద ఉన్న రూ.5.5 లక్షల నగదు, 64 గ్రాములు బంగారు, రెండు కిలోల వెండి, ఒక ల్యాప్‌టాప్‌ను స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు.

క్లుప్తంగా

ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్‌లో సాంకేతికత వినియోగం



విద్యార్థులకు మెమెంటోలు అందజేస్తున్న ఆర్‌ఎస్ జులనియా

ఏర్పేడు: ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్‌లో విద్యార్థులు సాంకేతికతను వినియోగించుకోవాలని ఐఏఎస్ అధికారిణి ఆర్‌ఎస్‌జులనియా సూచించారు. మంగళవారం మండలంలోని మేర్లపాక రెవెన్యూలో ఉన్న తిరుపతి ఐఐటీ ప్రాంగణంలో డైరెక్టర్ కేఎన్.సత్యనారాయణ ఆధ్వర్యంలో 'పబ్లిక్ పాలసీ ఇన్ ప్రాక్టీస్' అనే అంశంపై వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదరికం, ఆరోగ్యం, సంక్షోభ నిర్వహణ, పాఠశాల, ఉన్నత విద్యలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. వర్క్‌షాప్‌లో విద్యార్థులు భారతదేశం 2047 కోసం తమ విజన్‌ను ప్రదర్శించారు. విజయం సాధించిన విద్యార్థులకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఐఏఎస్ అధికారి సుబ్రమణం, ఐపీఎస్ అధికారిణి సంధ్య, ఐఈఎస్ అధికారి వీఎల్‌వీఎస్ఎస్ సుబ్బారావు, వర్క్‌షాప్ అధికారి రాహుల్ ఏ సిరోహి పాల్గొన్నారు.

1 నుంచి చెరువుల్లోకి చేప పిల్లలు

తిరుపతి అర్బన్: జిల్లాలోని అన్ని చెరువులకు నవంబర్ 1వ తేదీ నుంచి చేప పిల్లలను వదిలిపెట్టనున్నట్టు మత్స్యశాఖ జిల్లా అధికారి శ్రీనివాస్‌నాయక్ మంగళవారం తెలిపారు. జిల్లాలో తిరుపతి మత్స్యశాఖ కార్యాలయం వద్దే కాకుండా కళ్యాణ్‌డ్యామ్, అరణియార్ ప్రాజెక్టు వద్ద 1.5 కోట్ల చేప పిల్లలను జాలర్ల సమక్షంలో పెంచుతున్నట్లు వెల్లడించారు. ఇవి పెద్ద చెరువుల్లో వదలడానికి సిద్ధంగా ఉన్నాయని, చెరువులకు నీళ్లు చేరిన వెంటనే వదలొచ్చని చెప్పారు. ముందుగా మత్స్యశాఖ సొసైటీ చెరువులకు.. ఆపై పంచాయతీ రాజ్ చెరువుల్లోకి చేప పిల్లలు వదులుతామన్నారు.

శ్రీవారి దర్శనానికి 8 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 5 కంపార్ట్‌మెంట్లు నిండాయి. సోమవారం అర్ధరాత్రి వరకు 68,828 మంది స్వామివారిని దర్శించుకోగా.. 28,768 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ. 3.53 కోట్లు సమర్పించారు. టైం స్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 8 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

ఆఫ్‌లైన్‌లో రేషన్ బియ్యం

తిరుపతి అర్బన్: రేషన్ కార్డుదారుల వేలిముద్రలతో పనిలేకుండా ఆఫ్‌లైన్ పద్ధతిలో రేషన్ పంపిణీ చేయాలని పౌరసరఫరాల అధికారి రాజా రఘువీర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సాంకేతిక సమస్యలతో సర్వర్ సక్రమంగా పనిచేయని పక్షంలో ఆఫ్‌లైన్‌లో సరుకులు ఇవ్వాలని డీలర్లు, ఎండీయూ వాహనదారులకు స్పష్టం చేశారు. వేలిముద్రలు తీసుకోవడం లేదన్న సాకుతో బియ్యం ఇవ్వకుండా తిరిగి పంపరాదని, ప్రతి డీలర్ ఈ అంశాన్ని పాటించాలని, లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

దుర్గమ్మ సేవలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి



డిప్యూటీ సీఎంకు అమ్మవారి చిత్రపటం..

ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే నారాయణ స్వామి మంగళవారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ అర్చకులు అమ్మవారి చిత్రపటం , ప్రసాదాలు, పట్టువస్త్రాలను అందజేశారు.

డబుల్ ధమాకా!



డబుల్ డెక్కర్ బస్సు



డీపీటీఓతో చర్చిస్తున్న డెప్యూటీ మేయర్ భూమన అభినయ్

ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతి నగరంలో డబుల్ డెక్కర్ ఏసీ బస్సు తొలిసారిగా పరుగులు పెట్టనుంది. నగర వాసులకు సరికొత్త అనుభూతిని మిగిల్చేందుకు యంత్రాంగం ప్రణాళిక రచించింది. శ్రీనివాస సేతు ఫ్లైఓవర్, మాస్టర్‌ప్లాన్ రహదారుల మీదుగా ఈ బస్సు రయ్‌మని దూసుకెళ్లనుంది. నగర అందాలను వీక్షించేలా.. పర్యాటకులు పరవశించేలా తమవంతు సేవలు అందించనుంది. ఇప్పటికే ఈ–బస్సు సేవలతో భక్తులను ఆకట్టుకుంటున్న అధికారులు.. ఇప్పుడు మరో కొత్త సర్వీసును తీసుకొచ్చి సరికొత్త అనుభూతిని కల్పించేందుకు సిద్ధమవడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

- తిరుపతికి తొలి డబుల్ డెక్కర్ బస్సు
- రేపటి నుంచి పరుగులు
- నాలుగు మార్గాల్లో సర్వీసు తిప్పేలా ప్రణాళికలు
- ఇప్పటికే ట్రయల్ రన్ పూర్తి

ఏ మార్గంలో ఎక్కడి నుంచి ఎక్కడి వరకంటే

రూట్ 1: కరకంబాడి రోడ్డు అన్నమయ్య ఇంజినీరింగ్ కళాశాల– శ్రీపద్మావతి మహిళా వర్సిటీ (మంగళం, లీలామహల్ కూడలి, పూర్ణకుంభం సర్కిల్, రామానుజకూడలి, లక్ష్మీపురం, అన్నమయ్య సర్కిల్, ఎమ్మార్‌పల్లి కూడలి నుంచి నూతనంగా నిర్మించిన సీతమ్మరోడ్డు మీదుగా మహిళా వర్సిటీ వరకు)

రూట్ 2: మహిళా యూనివర్సిటీ–ఎస్వీ యూనివర్సిటీ (సీతమ్మరోడ్డు, దండి సర్కిల్, అన్నమయ్య సర్కిల్, రామానుజ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, గ్రూప్‌థియేటర్స్, తాతయ్యగుంట ఆలయం, ఓల్డ్ మున్సిపల్ కార్యాలయం కూడలి, వీవీమహల్ రోడ్, టీటీడీ ఏడీ బిల్డింగ్, నందిసర్కిల్, గరుడ సర్కిల్, టౌన్‌క్లబ్ సర్కిల్, బాలాజీ కాలనీ, ఎస్వీ యూనివర్సిటీ మెయిన్‌గేట్)

రూట్ 3 : ఎస్వీ యూనివర్సిటీ మెయిన్‌గేట్–తిరుచానూరు (బాలాజీ కాలనీ, టౌన్ క్లబ్‌సర్కిల్, అలిపిరి, కపిలతీర్థం సర్కిల్, శ్రీనివాససేతు మీదగా తిరుచానూరు)

రూట్ 4 : తిరుచానూరు– అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల(శిల్పారామం, శ్రీనివాస కల్యాణ మండపం, రామానుజ సర్కిల్, పూర్ణకుంభం సర్కిల్, లీలామహల్ సర్కిల్, మంగళం రోడ్డులోని బొంతాలమ్మ ఆలయం, మంగళం)

సర్వీస్	డబుల్ డెక్కర్ ఏసీ బస్సు
నడిచే విధానం	ఎలక్ట్రికల్ బ్యాటరీ
ఖర్చు	రూ.2.7 కోట్లు
నిర్వహణ	తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్
బస్సు నడిపే మార్గాలు	నాలుగు
సీటింగ్ కెపాసిటీ	68
ట్రైనీ డ్రైవర్లు	ముగ్గురు

తిరుపతి తుడా : తిరుపతి నగరం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. రహదారుల విస్తరణతో నగరం కొత్త పుంతలు తొక్కుతోంది. ఈ క్రమంలో నగర వాసులు, యాత్రికులకు స్మార్ట్ సౌకర్యాలను కల్పించే ఉద్దేశంతో డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి స్మార్ట్ రవాణా సదుపాయంపై దృష్టి సారించారు. అత్యాధునిక సౌకర్యాలతో తొణికిసలాడుతున్న ఎలక్ట్రికల్ బ్యాటరీ డబుల్ డెక్కర్ బస్సును తీసుకురావాలని సంకల్పించారు. గత మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్‌లో డబుల్ డెక్కర్ బస్సు ప్రతిపాదనకు కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేయగా.. నిపుణులతో సుదీర్ఘంగా చర్చించి డబుల్ డెక్కర్ బస్సును ఇటీవల కొనుగోలు చేశారు.



డబుల్ డెక్కర్ బస్సును ఆసక్తిగా తిలకిస్తున్న జనం

పరుగులు పెట్టనున్న స్మార్ట్ బస్సు

ఎలక్ట్రికల్ బ్యాటరీ డబుల్ డెక్కర్ బస్సు ఈనెల 12వ తేదీ నుంచి తిరుపతి నగరంలో పరుగులు పెట్టనుంది. ఇప్పటికే రెండు పర్యాయాలు బస్సు నడిపే మార్గాల్లో ట్రయల్ రన్‌ను విజయవంతంగా పూర్తిచేశారు. కమిషనర్ హరిత, డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డితో పాటు ఇంజినీర్లు, కార్పొరేటర్లు ట్రయల్ రన్‌లో పాల్గొన్నారు. నాలుగు మార్గాల్లో ఈ బస్సును నడపనున్నారు. ఆయా మార్గాల్లో ఇప్పటికే రూట్‌ను క్లియర్ చేశారు.

పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట

తిరుపతి నగరంలో పర్యావరణ పరిరక్షణకు మున్సిపల్ కార్పొరేషన్ నడుం బిగించింది. జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలను అనుసరిస్తూ ఉత్పత్తయ్యే చెత్త నిర్వహణ మొదలు.. ప్లాస్టిక్ నిషేధం, ఉద్యోగులకు వంద ఈ స్కూటర్లు, పచ్చదనం పెంపు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి వంటి వాటిని విజయవంతంగా నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే ఎలక్ట్రికల్ బ్యాటరీ బస్సును నడపాలని నిర్ణయించింది. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకట్టుకోవడం, నగరవాసులకు కొత్త అనుభూతిని తీసుకురావడమే లక్ష్యంగా మోడ్రన్‌బ్యాటరీ బస్సును ప్రవేశ పెట్టింది.

వారం రోజుల పాటు ఉచితం



తిరుపతి నగరం స్మార్ట్‌గా అభివృద్ధి చెందుతోంది. రహదారుల అభివృద్ధి, ఫ్లైఓవర్, రోడ్ల విస్తరణతో పాటు నగరవాసులకు ఆధునిక మౌలిక వసతులను కల్పించడంపై దృష్టి సారించాం. డబుల్ డెక్కర్ బస్సు సేవలు వారం రోజుల పాటు ఉచితం. ఆపై నిర్దేశించిన టికెట్ల ధరలతో నడపుతాం.

– భూమన అభినయ్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ తిరుపతి

సర్వీసు నిర్వహణకు ఏర్పాట్లు



డబుల్ డెక్కర్ ఏసీ బస్సుతో నగరంలో రవాణా సౌకర్యాలను కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేశాం. నాలుగు మార్గాలను ఎంపిక చేశాం. నిర్దేశించిన ఆయా మార్గాల మీదగా ఈ బస్సు పర్యటించనుంది. ఇప్పటికే శిక్షణ ఇచ్చిన ముగ్గురు డ్రైవర్లు సిద్ధంగా ఉన్నారు.

– డీ.హరిత, కమిషనర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్

మేలు జాతి పేయదూడలను అభివృద్ధి చేద్దాం



మేలుజాతి దూడలను ఎంపిక చేస్తున్న పశుసంవర్థక శాఖ అధికారులు

పెనుమూరు(కార్వేటినగరం) మేలుజాతి దూడలను అభివృద్ధి చేసి, పాల దిగుబడిని పెంచేందుకు కృషి చేద్దామని పశు సంతతి పరిశీలనా కేంద్రం సంచాలకులు డాక్టర్ వాసు అన్నారు. మంగళవారం మండలంలోని కామచిన్నయ్యపల్లెలో మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వాసు మాట్లాడుతూ విశిష్ట లక్షణాలు కలిగి, అధిక పాల దిగుబడినిచ్చే మేలు జాతి దూడలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. పీటీపీ సెమెన్ ద్వారా మేలు జాతి కోడె దూడలు, అలాగే మేలు జాతి పేయదూడలను గత మూడేళ్లుగా అభివృద్ధి చేస్తున్నామని, రైతులు తమ ఆవులకు పీటీపీ సెమెన్ వేయించుకోవడం ద్వారా మంచి లక్షణాలు గల పేయ, కోడెదూడల సంతతి పెరిగే అవకాశం ఉందని, పాడి రైతులు సహకరించాలన్నారు. ఈ ప్రదర్శనలో భాగంగా ఉత్తమ పాడిరైతులుగా వరలక్ష్మి, ఉమాపతి నాయుడు, రుక్మాంగధ నాయుడుకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 70 మంది రైతులకు కూడా ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ ఏడీ డాక్టర్ గీతారెడ్డి, మండల పశువైద్యాధికారి డాక్టర్ పార్థీబన్, ఏహెచ్‌ఏలు దీపిక, లిఖిత, గోపాలమిత్రలు గీత, శర్మ, గోపాల్ పాల్గొన్నారు.

పెంకాక్ సిలాట్ క్రీడలో కార్వేటినగరం విద్యార్థులకు స్వర్ణం

కార్వేటినగరం: కేరళలోని త్రివేండ్రం జిమ్మీజార్జ్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల ఒకటి నుంచి 3వ తేదీ వరకు నిర్వహించిన పెంకాక్ సిలాట్ సౌత్‌జోన్ చాంపియన్ షిప్‌లో కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు స్వర్ణ పతకాలను కైవసం చేసుకున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయులురెడ్డి అన్నారు. మంగళవారం స్వర్ణ పతకాలు అందుకున్న విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించేందుకు కళాశాల ఉపాధ్యాయులు చేయూత నందించి, ప్రోత్సాహిస్తున్నారన్నారు. తమ కళాశాలలో బీఎస్సీ (కంప్యూటర్ సైన్స్) మొదటి సంవత్సరం చదువుతున్న ఎం.గౌతమ్, డి.లోకేష్‌ను ప్రతి విద్యార్థిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య అధ్యాపకులు జోగి ప్రసాద్, ఐక్యుఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సీఎస్ లత, అధ్యాపకులు లావణ్య పాల్గొన్నారు.

నిరంతరం మెరుగైన విద్యుత్ సరఫరా

- సబ్సిడీ ఏటా రూ.500 కోట్లు
- వ్యవసాయ సరఫరా లైన్‌కు రూ.5 వేల కోట్లు
- సీఎండీ సంతోషరావు



మాట్లాడుతున్న సీఎండీ సంతోషరావు

చిత్తూరు కార్పొరేషన్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా ఇస్తున్నామని ట్రాన్స్‌కో సీఎండీ సంతోషరావు తెలిపారు. మంగళవారం చిత్తూరులోని విద్యుత్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. పలు రకాల సబ్సిడీ రూపంలో ఎస్సీ, ఎస్టీ, క్షురకులు, స్వర్ణకారులు ఇతర సర్వీసులకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం డిస్కమ్(రాయలసీమ, నెల్లూరు జిల్లాలు)పరిధిలో ఏటా రూ.500 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. అలాగే డిస్కమ్ పరిధిలోని వ్యవసాయ సర్వీసులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి ఆర్‌డీఎస్ఎస్ పథకం కింద పనులు ప్రారంభించారన్నారు. రూ.5 వేల కోట్లతో వ్యవసాయానికి ప్రత్యేకంగా లైన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటి ద్వారా గ్రామాల్లో త్రీఫేజ్ సరఫరా అందించనున్నట్లు తెలిపారు. స్మార్ట్ మీటర్ల వాడకంతో లైన్‌లాస్ తెలుస్తుందన్నారు. దీంతో రైతులకు జవాబుదారీతనం వస్తుందన్నారు. వ్యవసాయ సర్వీసులకు కరెంటు బిల్లులు కట్టాలనే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దన్నారు. జగనన్న కాలనీల్లో విద్యుద్దీకరణ పనులు వేగంగా చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ హౌసింగ్ పథకం కింద ఇళ్ల నిర్మాణాలకు రుణం పొందినవారికి ఉచితంగా సర్వీసులు ఇస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఉచిత సర్వీసులతోపాటు ఫ్యాన్, ఎల్ఈడీ బల్బులు, ట్యూబ్‌లైట్ ఇవ్వనున్నామని చెప్పారు. నూతన వ్యవసాయ సర్వీసులకు డబ్బులు కట్టిన నెలలోపు విడుదల చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. 48 గంటల్లో ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతు చేయాలన్నారు. విద్యుత్తు సమస్యలపై టోల్ ఫ్రీ నంబర్ 1912కు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో సీజీఎంలు ధర్మజ్ఞాని, గురవయ్య, ఎస్ఈ కృష్ణారెడ్డి, ఈఈలు హరి, పద్మనాభపిళ్లై, రవికుమార్, డీఈలు శేషాద్రి, జయప్రకాష్, సతీష్, ఆనంద్, సుబ్రమణ్యం, కొండయ్య, శ్రీలక్ష్మి, ఏఏఓ గీత, జేఏఓ గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఏఏసీ బృందం పరిశీలన



మాట్లాడుతున్న ఎన్‌ఏఏసీ బృందం సభ్యులు

నాయుడుపేట: ఎన్ఏఏసీ గుర్తింపు కోసం నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ బృందం సభ్యులు పరిశీలించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం ఉపకులపతి ఆచార్య విమల, మీరట్ విశ్వవిద్యాలయానికి చెందిన చౌదరి చరణ్‌సింగ్, ఆచార్య శ్రీనివాసరాఘవన్, భారతి, ఆచార్య శ్రీధర్ శెట్టి తదితరులు కళాశాలలో పలు అంశాలపై ఆరాతీశారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, జేకేజీ తదితర విభాగాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదనశర్మ మాట్లాడుతూ కళాశాల మంచి గ్రేడ్ పొందగలదని ఆశిస్తున్నట్టు తెలిపారు.

పంచాయతీల సుస్థిర అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి

పలమనేరు/గంగవరం: పలమనేరు రెవెన్యూ డివిజన్‌లోని పంచాయతీల అభివృద్ధికి కృషి చేద్దామని చిత్తూరు జెడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి సూచించారు. పట్టణ సమీపంలోని మదర్ థెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో పీడీఐ(పంచాయతీ డెవలప్‌మెంట్ ఇండెక్స్)పై డివిజనల్ కమిటీ మోనిటరింగ్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీల సుస్థిర అభివృద్ధికి నిర్దేశించుకున్న లక్ష్యాలను పూర్తి చేసి, ఆ వివరాలను సంబంధిత యాప్‌లో నమోదు చేయాలన్నారు. గ్రామీణ స్థాయిలో సుస్థిర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం విధివిధాలను రూపొందించిందన్నారు. గ్రామాల్లో పేదరిక నిర్మూలన, ఆరోగ్యకర జీవనం, తాగునీటి సౌకర్యం, పారిశుధ్యం, సామాజిక భద్రత, మౌళిక వసతులు తదితర అంశాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి మండల, నియోజకవర్గ, డివిజన్, జిల్లాస్థాయి సంఘాలను ఏర్పాటు చేశారన్నారు. డివిజనల్ స్థాయిలో మానిటరింగ్ కోసం డీఎల్‌పీఓ చైర్మన్ డివిజినల్ అధికారులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. మండల స్థాయిలో డేటా వ్యాలిడేషన్ కమిటీకి చైర్మన్‌గా సంబంధిత ఎంపీడీఓలు వ్యవహరిస్తారన్నారు. పంచాయతీల వారీగా సేకరించిన సమాచారాన్ని సంబంధిత డిజిటల్ అసిస్టెంట్లు ఆయా పోర్టల్ల ద్వారా అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. ఇదే కాపీని ఆయా పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలన్నారు. దీని ద్వారా వారు గ్రామసభలో ఆమోదం తెలుపాల్సి ఉంటుందన్నారు. ఆపై బ్లాక్‌లెవెల్ ఆమోదం జరుగుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో వివరాలు ఈనెల 12వ తేదీలోపు, ఆపై వ్యాలిడేషన్ ప్రక్రియ ఈనెల 25లోపు జరిగి మొత్తానికి ఇందుకు సంబంధించిన పూర్తి సర్వే ఈనెలాఖరుకు పూర్తి కావాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డీపీఓ లక్ష్మి, పలమనేరు ఆర్డీఓ శివయ్య, డీఎల్‌పీఓ ఉమావాణి, డిస్ట్రిక్ కోఆర్డినేటర్ షణ్ముగం పాల్గొన్నారు.

బోయకొండలో 15 నుంచి దసరా ఉత్సవాలు



ఆలయంలో క్యూలైన్ల ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న ఈఓ చంద్రమౌళి, పెద్దిరెడ్డి తదితరులు



అమ్మవారి సేవలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి తదితరులు

చౌడేపల్లె: మండలంలోని బోయకొండ గంగమ్మ ఆలయంలో ఈనెల 15 నుంచి 23వ తేదీ వరకు దసరా ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ చంద్రమౌళి తెలిపారు. మంగళవారం వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డితో కలిసి ఆలయం వద్ద జరుగుతున్న ఏర్పాట్లు, అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. రూ.2 కోట్ల వ్యయంతో జరుగుతున్న యాగశాల, అర్చకులు, సిబ్బంది వసతి గృహం, అమ్మవారికి జంతు బలులు సమర్పించేందుకు ఏర్పాటు చేసిన మండపం పనులను పరిశీలించారు. అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. దసరా మహోత్సవాల్లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడానికి వస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు తీసుకోవాల్సిన ఏర్పాట్లు, వసతులు, కార్యచరణపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బోయకొండలో పూర్తి చేసిన అభివృద్ధి పనులను మంత్రి పెద్దిరెడ్డి ప్రారంభించనున్నట్లు చెప్పారు. రద్దీకి తగిన విధంగా చర్యలు తీసుకోవడంతోపాటు నిత్య ప్రసాదం పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం అమ్మవారిని పెద్దిరెడ్డి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సోమల మల్లికార్జునరెడ్డి, రవిచంద్రారెడ్డి, లడ్డు రమణ, సురేంద్రరెడ్డి, డిష్ సూరి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ఎల్ రెడ్డి, మంజునాథ్, సురేంద్రరెడ్డి, వీర కుమార్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్‌లో సాంకేతికత వినియోగం



విద్యార్థులకు మెమెంటోలు అందజేస్తున్న ఆర్‌ఎస్ జులనియా

ఏర్పేడు: ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్‌లో విద్యార్థులు సాంకేతికతను వినియోగించుకోవాలని ఐఏఎస్ అధికారిణి ఆర్‌ఎస్‌జులనియా సూచించారు. మంగళవారం మండలంలోని మేర్లపాక రెవెన్యూలో ఉన్న తిరుపతి ఐఐటీ ప్రాంగణంలో డైరెక్టర్ కేఎన్.సత్యనారాయణ ఆధ్వర్యంలో 'పబ్లిక్ పాలసీ ఇన్ ప్రాక్టీస్' అనే అంశంపై వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదరికం, ఆరోగ్యం, సంక్షోభ నిర్వహణ, పాఠశాల, ఉన్నత విద్యలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. వర్క్‌షాప్‌లో విద్యార్థులు భారతదేశం 2047 కోసం తమ విజన్‌ను ప్రదర్శించారు. విజయం సాధించిన విద్యార్థులకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఐఏఎస్ అధికారి సుబ్రమణం, ఐపీఎస్ అధికారిణి సంధ్య, ఐఈఎస్ అధికారి వీఎల్‌వీఎస్ఎస్ సుబ్బారావు, వర్క్‌షాప్ అధికారి రాహుల్ ఏ సిరోహి పాల్గొన్నారు.

1 నుంచి చెరువుల్లోకి చేప పిల్లలు

తిరుపతి అర్బన్: జిల్లాలోని అన్ని చెరువులకు నవంబర్ 1వ తేదీ నుంచి చేప పిల్లలను వదిలిపెట్టనున్నట్టు మత్స్యశాఖ జిల్లా అధికారి శ్రీనివాస్‌నాయక్ మంగళవారం తెలిపారు. జిల్లాలో తిరుపతి మత్స్యశాఖ కార్యాలయం వద్దే కాకుండా కళ్యాణ్‌డ్యామ్, అరణియార్ ప్రాజెక్టు వద్ద 1.5 కోట్ల చేప పిల్లలను జాలర్ల సమక్షంలో పెంచుతున్నట్లు వెల్లడించారు. ఇవి పెద్ద చెరువుల్లో వదలడానికి సిద్ధంగా ఉన్నాయని, చెరువులకు నీళ్లు చేరిన వెంటనే వదలొచ్చని చెప్పారు. ముందుగా మత్స్యశాఖ సొసైటీ చెరువులకు.. ఆపై పంచాయతీ రాజ్ చెరువుల్లోకి చేప పిల్లలు వదులుతామన్నారు.

శ్రీవారి దర్శనానికి 8 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో 5 కంపార్ట్‌మెంట్లు నిండాయి. సోమవారం అర్ధరాత్రి వరకు 68,828 మంది స్వామివారిని దర్శించుకోగా.. 28,768 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ. 3.53 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 8 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

ఆఫ్‌లైన్‌లో రేషన్ బియ్యం

తిరుపతి అర్బన్: రేషన్ కార్డుదారుల వేలిముద్రలతో పనిలేకుండా ఆఫ్‌లైన్ పద్ధతిలో రేషన్ పంపిణీ చేయాలని పౌరసరఫరాల అధికారి రాజా రఘువీర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సాంకేతిక సమస్యలతో సర్వర్ సక్రమంగా పనిచేయని పక్షంలో ఆఫ్‌లైన్‌లో సరుకులు ఇవ్వాలని డీలర్లు, ఎండీయూ వాహనదారులకు స్పష్టం చేశారు. వేలిముద్రలు తీసుకోవడం లేదన్న సాకుతో బియ్యం ఇవ్వకుండా తిరిగి పంపరాదని, ప్రతి డీలర్ ఈ అంశాన్ని పాటించాలని, లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

దుర్గమ్మ సేవలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి



డిప్యూటీ సీఎంకు అమ్మవారి చిత్రపటం..

ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే నారాయణ స్వామి మంగళవారం దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనానికి వచ్చిన ఆయనకు ఆలయ అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్న అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ అర్చకులు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, పట్టువస్త్రాలను అందజేశారు.

డబుల్ ధమాకా!



డబుల్ డెక్కర్ బస్సు



డీపీటీఓతో చర్చిస్తున్న డెప్యూటీ మేయర్ భూమన అభినయ్

ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతి నగరంలో డబుల్ డెక్కర్ ఏసీ బస్సు తొలిసారిగా పరుగులు పెట్టనుంది. నగర వాసులకు సరికొత్త అనుభూతిని మిగిల్చేందుకు యంత్రాంగం ప్రణాళిక రచించింది. శ్రీనివాస సేతు ఫ్లైఓవర్, మాస్టర్‌ప్లాన్ రహదారుల మీదుగా ఈ బస్సు రయ్‌మని దూసుకెళ్లనుంది. నగర అందాలను వీక్షించేలా.. పర్యాటకులు పరవశించేలా తమవంతు సేవలు అందించనుంది. ఇప్పటికే ఈ–బస్సు సేవలతో భక్తులను ఆకట్టుకుంటున్న అధికారులు.. ఇప్పుడు మరో కొత్త సర్వీసును తీసుకొచ్చి సరికొత్త అనుభూతిని కల్పించేందుకు సిద్ధమవడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

- తిరుపతికి తొలి డబుల్ డెక్కర్ బస్సు
- రేపటి నుంచి పరుగులు
- నాలుగు మార్గాల్లో సర్వీసు తిప్పేలా ప్రణాళికలు
- ఇప్పటికే ట్రయల్ రన్ పూర్తి

తిరుపతి తుడా : తిరుపతి నగరం అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. రహదారుల విస్తరణతో నగరం కొత్త పుంతలు తొక్కుతోంది. ఈ క్రమంలో నగర వాసులు, యాత్రికులకు స్మార్ట్ సౌకర్యాలను కల్పించే ఉద్దేశంతో డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి స్మార్ట్ రవాణా సదుపాయంపై దృష్టి సారించారు. అత్యాధునిక సౌకర్యాలతో తొణికిసలాడుతున్న ఎలక్ట్రికల్ బ్యాటరీ డబుల్ డెక్కర్ బస్సును తీసుకురావాలని సంకల్పించారు. గత మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్‌లో డబుల్ డెక్కర్ బస్సు ప్రతిపాదనకు కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం



డబుల్ డెక్కర్ బస్సును ఆసక్తిగా తిలకిస్తున్న జనం

ఏ మార్గంలో ఎక్కడి నుంచి ఎక్కడి వరకంటే

రూట్ 1: కరకంబాడి రోడ్డు అన్నమయ్య ఇంజినీరింగ్ కళాశాల– శ్రీపద్మావతి మహిళా వర్సిటీ (మంగళం, లీలామహల్ కూడలి, పూర్ణకుంభం సర్కిల్, రామానుజకూడలి, లక్ష్మీపురం, అన్నమయ్య సర్కిల్, ఎమ్మార్‌పల్లి కూడలి నుంచి నూతనంగా నిర్మించిన సీతమ్మరోడ్డు మీదుగా మహిళా వర్సిటీ వరకు)

రూట్ 2: మహిళా యూనివర్సిటీ–ఎస్వీ యూనివర్సిటీ (సీతమ్మరోడ్డు, దండి సర్కిల్, అన్నమయ్య సర్కిల్, రామానుజ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, గ్రూప్‌థియేటర్స్, తాతయ్యగుంట ఆలయం, ఓల్డ్ మున్సిపల్ కార్యాలయం కూడలి, వీవీమహల్ రోడ్, టీటీడీ ఏడీ బిల్డింగ్, నందిసర్కిల్, గరుడ సర్కిల్, టౌన్‌క్లబ్ సర్కిల్, బాలాజీ కాలనీ, ఎస్వీ యూనివర్సిటీ మెయిన్‌గేట్)

రూట్ 3 : ఎస్వీ యూనివర్సిటీ మెయిన్‌గేట్–తిరుచానూరు (బాలాజీ కాలనీ, టౌన్ క్లబ్‌సర్కిల్, అలిపిరి, కపిలతీర్థం సర్కిల్, శ్రీనివాససేత మీదగా తిరుచానూరు)

రూట్ 4 : తిరుచానూరు– అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాల(శిల్పారామం, శ్రీనివాస కల్యాణ మండపం, రామానుజ సర్కిల్, పూర్ణకుంభం సర్కిల్, లీలామహల్ సర్కిల్, మంగళం రోడ్డులోని బొంతాలమ్మ ఆలయం, మంగళం)

చేయగా.. నిపుణులతో సుదీర్ఘంగా చర్చించి డబుల్ డెక్కర్ బస్సును ఇటీవల కొనుగోలు చేశారు.

పరుగులు పెట్టనున్న స్మార్ట్ బస్సు

ఎలక్ట్రికల్ బ్యాటరీ డబుల్ డెక్కర్ బస్సు ఈనెల 12వ తేదీ నుంచి తిరుపతి నగరంలో పరుగులు పెట్టనుంది. ఇప్పటికే రెండు పర్యాయాలు బస్సు నడిపే మార్గాల్లో ట్రయల్ రన్‌ను విజయవంతంగా పూర్తిచేశారు. కమిషనర్ హరిత, డెప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డితో పాటు ఇంజినీర్లు, కార్పొరేటర్లు ట్రయల్ రన్‌లో పాల్గొన్నారు. నాలుగు మార్గాల్లో ఈ బస్సును నడపనున్నారు. ఆయా మార్గాల్లో ఇప్పటికే రూట్‌ను క్లియర్ చేశారు.

పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట

తిరుపతి నగరంలో పర్యావరణ పరిరక్షణకు మున్సిపల్ కార్పొరేషన్ నడుం బిగించింది. జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలను అనుసరిస్తూ ఉత్పత్తయ్యే చెత్త నిర్వహణ మొదలు.. ప్లాస్టిక్ నిషేధం, ఉద్యోగులకు వంద ఈ స్కూటర్లు, పచ్చదనం పెంపు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి వంటి వాటిని విజయవంతంగా నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే ఎలక్ట్రికల్ బ్యాటరీ బస్సును నడపాలని నిర్ణయించింది. జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకట్టుకోవడం, నగరవాసులకు కొత్త అనుభూతిని తీసుకురావడమే లక్ష్యంగా మోడ్రన్‌బ్యాటరీ బస్సును ప్రవేశపెట్టింది.

సర్వీస్	డబుల్ డెక్కర్ ఏసీ బస్సు
నడిచే విధానం	ఎలక్ట్రికల్ బ్యాటరీ
ఖర్చు	రూ.2.7 కోట్లు
నిర్వహణ	తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్
బస్సు నడిపే మార్గాలు	నాలుగు
సీటింగ్ కెపాసిటీ	68
ట్రైనీ డ్రైవర్లు	ముగ్గురు

వారం రోజుల పాటు ఉచితం



తిరుపతి నగరం స్మార్ట్‌గా అభివృద్ధి చెందుతోంది. రహదారుల అభివృద్ధి, ఫ్లైఓవర్, రోడ్ల విస్తరణతో పాటు నగరవాసులకు ఆధునిక మౌలిక వసతులను కల్పించడంపై దృష్టి సారించాం. డబుల్ డెక్కర్ బస్సు సేవలు వారం రోజుల పాటు ఉచితం. ఆపై నిర్దేశించిన టికెట్ల ధరలతో నడపుతాం.

– భూమన అభినయ్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ తిరుపతి

సర్వీసు నిర్వహణకు ఏర్పాట్లు



డబుల్ డెక్కర్ ఏసీ బస్సుతో నగరంలో రవాణా సౌకర్యాలను కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేశాం. నాలుగు మార్గాలను ఎంపిక చేశాం. నిర్దేశించిన ఆయా మార్గాల మీదగా ఈ బస్సు పర్యటించనుంది. ఇప్పటికే శిక్షణ ఇచ్చిన ముగ్గురు డ్రైవర్లు సిద్ధంగా ఉన్నారు.

– డీ.హరిత, కమిషనర్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్

మేలు జాతి పేయదూడలను అభివృద్ధి చేద్దాం



మేలుజాతి దూడలను ఎంపిక చేస్తున్న పశుసంవర్ధక శాఖ అధికారులు

పెనుమూరు(కార్వేటినగరం) మేలుజాతి దూడలను అభివృద్ధి చేసి, పాల దిగుబడిని పెంచేందుకు కృషి చేద్దామని పశు సంతతి పరిశీలనా కేంద్రం సంచాలకులు డాక్టర్ వాసు అన్నారు. మంగళవారం మండలంలోని కామచిన్నయ్యపల్లెలో మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వాసు మాట్లాడుతూ విశిష్ట లక్షణాలు కలిగి, అధిక పాల దిగుబడినిచ్చే మేలు జాతి దూడలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. పీటీపీ సెమెన్ ద్వారా మేలు జాతి కోడె దూడలు, అలాగే మేలు జాతి పేయదూడలను గత మూడేళ్లుగా అభివృద్ధి చేస్తున్నామని, రైతులు తమ ఆవులకు పీటీపీ సెమెన్ వేయించుకోవడం ద్వారా మంచి లక్షణాలు గల పేయ, కోడెదూడల సంతతి పెరిగే అవకాశం ఉందని, పాడి రైతులు సహకరించాలన్నారు. ఈ ప్రదర్శనలో భాగంగా ఉత్తమ పాడిరైతులుగా వరలక్ష్మి, ఉమాపతి నాయుడు, రుక్మాంగధ నాయుడుకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 70 మంది రైతులకు కూడా ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ ఏడీ డాక్టర్ గీతారెడ్డి, మండల పశువైద్యాధికారి డాక్టర్ పార్తీబన్, ఏహెచ్‌ఏలు దీపిక, లిఖిత, గోపాలమిత్రలు గీత, శర్మ, గోపాల్ పాల్గొన్నారు.

పెంకాక్ సిలాట్ క్రీడలో కార్వేటినగరం విద్యార్థులకు స్వర్ణం

కార్వేటినగరం: కేరళలోని త్రివేండ్రం జిమ్మీజార్జ్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల ఒకటి నుంచి 3వ తేదీ వరకు నిర్వహించిన పెంకాక్ సిలాట్ సౌత్‌జోన్ చాంపియన్ షిప్‌లో కార్వేటినగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు స్వర్ణ పతకాలను కైవసం చేసుకున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయులురెడ్డి అన్నారు. మంగళవారం స్వర్ణ పతకాలు అందుకున్న విద్యార్థులను కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించేందుకు కళాశాల ఉపాధ్యాయులు చేయూత నందించి, ప్రోత్సాహిస్తున్నారన్నారు. తమ కళాశాలలో బీఎస్సీ (కంప్యూటర్ సైన్స్) మొదటి సంవత్సరం చదువుతున్న ఎం.గౌతమ్, డి.లోకేష్‌ను ప్రతి విద్యార్థిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ విద్య అధ్యాపకులు జోగి ప్రసాద్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సీఎస్ లత, అధ్యాపకులు లావణ్య పాల్గొన్నారు.

నిరంతరం మెరుగైన విద్యుత్ సరఫరా

- సబ్సిడీ ఏటా రూ.500 కోట్లు
- వ్యవసాయ సరఫరా లైన్‌కు రూ.5 వేల కోట్లు
- సీఎండీ సంతోషరావు



మాట్లాడుతున్న సీఎండీ సంతోషరావు

చిత్తూరు కార్పొరేషన్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా ఇస్తున్నామని ట్రాన్స్‌కో సీఎండీ సంతోషరావు తెలిపారు. మంగళవారం చిత్తూరులోని విద్యుత్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. పలు రకాల సబ్సిడీ రూపంలో ఎస్సీ, ఎస్టీ, క్షురకులు, స్వర్ణకారులు ఇతర సర్వీసులకు ఉచిత విద్యుత్ సరఫరా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం డిస్కమ్(రాయలసీమ, నెల్లూరు జిల్లాలు)పరిధిలో ఏటా రూ.500 కోట్లు ఖర్చు చేస్తోందన్నారు. అలాగే డిస్కమ్ పరిధిలోని వ్యవసాయ సర్వీసులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి ఆర్‌డీఎస్ఎస్ పథకం కింద పనులు ప్రారంభించారన్నారు. రూ.5 వేల కోట్లతో వ్యవసాయానికి ప్రత్యేకంగా లైన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటి ద్వారా గ్రామాల్లో త్రీఫేజ్ సరఫరా అందించనున్నట్లు తెలిపారు. స్మార్ట్ మీటర్ల వాడకంతో లైన్‌లాస్ తెలుస్తుందన్నారు. దీంతో రైతులకు జవాబుదారీతనం వస్తుందన్నారు. వ్యవసాయ సర్వీసులకు కరెంటు బిల్లులు కట్టాలనే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దన్నారు. జగనన్న కాలనీల్లో విద్యుద్దీకరణ పనులు వేగంగా చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ హౌసింగ్ పథకం కింద ఇళ్ల నిర్మాణాలకు రుణం పొందినవారికి ఉచితంగా సర్వీసులు ఇస్తున్నామన్నారు. భవిష్యత్తులో ఉచిత సర్వీసులతోపాటు ఫ్యాన్, ఎల్ఈడీ బల్బులు, ట్యూబ్‌లైట్ ఇవ్వనున్నామని చెప్పారు. నూతన వ్యవసాయ సర్వీసులకు డబ్బులు కట్టిన నెలలోపు విడుదల చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. 48 గంటల్లో ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతు చేయాలన్నారు. విద్యుత్తు సమస్యలపై టోల్ ఫ్రీ నంబర్ 1912కు ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో సీజీఎంలు ధర్మజ్ఞాని, గురవయ్య, ఎస్ఈ కృష్ణారెడ్డి, ఈఈలు హరి, పద్మనాభపిళ్లై రవికుమార్, డీఈలు శేషాద్రి, జయప్రకాష్, సతీష్, ఆనంద్, సుబ్రమణ్యం, కొండయ్య, శ్రీలక్ష్మి, ఏఏఓ గీత, జేఏఓ గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఏఏసీ బృందం పరిశీలన



మాట్లాడుతున్న ఎన్‌ఏఏసీ బృందం సభ్యులు

నాయుడుపేట: ఎన్ఏఏసీ గుర్తింపు కోసం నాయుడుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ బృందం సభ్యులు పరిశీలించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం ఉపకులపతి ఆచార్య విమల, మీరట్ విశ్వవిద్యాలయానికి చెందిన చౌదరి చరణ్‌సింగ్, ఆచార్య శ్రీనివాసరాఘవన్, భారతి, ఆచార్య శ్రీధర్ శెట్టి తదితరులు కళాశాలలో పలు అంశాలపై ఆరాతీశారు. ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, జేకేజీ తదితర విభాగాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదనశర్మ మాట్లాడుతూ కళాశాల మంచి గ్రేడ్ పొందగలదని ఆశిస్తున్నట్టు తెలిపారు.

పంచాయతీల సుస్థిర అభివృద్ధికి కృషి



మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి

పలమనేరు/గంగవరం: పలమనేరు రెవెన్యూ డివిజన్‌లోని పంచాయతీల అభివృద్ధికి కృషి చేద్దామని చిత్తూరు జెడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి సూచించారు. పట్టణ సమీపంలోని మదర్ థెరీసా ఇంజినీరింగ్ కళాశాలలో పీడీఐ(పంచాయతీ డెవలప్‌మెంట్ ఇండెక్స్)పై డివిజనల్ కమిటీ మోనిటరింగ్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పంచాయతీల సుస్థిర అభివృద్ధికి నిర్దేశించుకున్న లక్ష్యాలను పూర్తి చేసి, ఆ వివరాలను సంబంధిత యాప్‌లో నమోదు చేయాలన్నారు. గ్రామీణ స్థాయిలో సుస్థిర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం విధివిధాలను రూపొందించిందన్నారు. గ్రామాల్లో పేదరిక నిర్మూలన, ఆరోగ్యకర జీవనం, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, సామాజిక భద్రత, మౌలిక వసతులు తదితర అంశాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి మండల, నియోజకవర్గ, డివిజన్, జిల్లాస్థాయి సంఘాలను ఏర్పాటు చేశారన్నారు. డివిజినల్ స్థాయిలో మానిటరింగ్ కోసం డీఎల్‌పీఓ చైర్మన్ డివిజినల్ అధికారులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. మండల స్థాయిలో డేటా వ్యాలిడేషన్ కమిటీకి చైర్మన్‌గా సంబంధిత ఎంపీడీఓలు వ్యవహరిస్తారన్నారు. పంచాయతీల వారీగా సేకరించిన సమాచారాన్ని సంబంధిత డిజిటల్ అసిస్టెంట్లు ఆయా పోర్టల్ల ద్వారా అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. ఇదే కాపీని ఆయా పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలన్నారు. దీని ద్వారా వారు గ్రామసభలో ఆమోదం తెలుపాల్సి ఉంటుందన్నారు. ఆపై బ్లాక్‌లెవెల్ ఆమోదం జరుగుతుందని తెలిపారు. గ్రామస్థాయిలో వివరాలు ఈనెల 12వ తేదీలోపు, ఆపై వ్యాలిడేషన్ ప్రక్రియ ఈనెల 25లోపు జరిగి మొత్తానికి ఇందుకు సంబంధించిన పూర్తి సర్వే ఈనెలాఖరుకు పూర్తి కావాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డీపీఓ లక్ష్మి, పలమనేరు ఆర్డీఓ శివయ్య, డీఎల్‌పీఓ ఉమావాణి, డిస్టిక్ కోఆర్డినేటర్ షణ్ముగం పాల్గొన్నారు.

బోయకొండలో 15 నుంచి దసరా ఉత్సవాలు



ఆలయంలో క్యూలైన్ల ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న ఈఓ చంద్రమౌళి, పెద్దిరెడ్డి తదితరులు



అమ్మవారి సేవలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి తదితరులు

చౌడేపల్లె: మండలంలోని బోయకొండ గంగమ్మ ఆలయంలో ఈనెల 15 నుంచి 23వ తేదీ వరకు దసరా ఉత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ చంద్రమౌళి తెలిపారు. మంగళవారం వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డితో కలిసి ఆలయం వద్ద జరుగుతున్న ఏర్పాట్లు, అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. రూ.2 కోట్ల వ్యయంతో జరుగుతున్న యాగశాల, అర్చకులు, సిబ్బంది వసతి గృహం, అమ్మవారికి జంతు బలులు సమర్పించేందుకు ఏర్పాటు చేసిన మండపం పనులను పరిశీలించారు. అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. దసరా మహోత్సవాల్లో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడానికి వస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు తీసుకోవాల్సిన ఏర్పాట్లు, వసతులు, కార్యాచరణపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బోయకొండలో పూర్తి చేసిన అభివృద్ధి పనులను మంత్రి పెద్దిరెడ్డి ప్రారంభించనున్నట్లు చెప్పారు. రద్దీకి తగిన విధంగా చర్యలు తీసుకోవడంతోపాటు నిత్య ప్రసాదం పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం అమ్మవారిని పెద్దిరెడ్డి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సోమల మల్లికార్జునరెడ్డి, రవిచంద్రారెడ్డి, లడ్డు రమణ, సురేంద్రరెడ్డి, డిష్ సూరి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ఎల్ రెడ్డి, మంజునాథ్, సురేంద్రరెడ్డి, వీర కుమార్ పాల్గొన్నారు.